## కుర్మల్‌గూడలో కబ్జాలు నిజమే!

- ఆక్రమిత స్థలంలో నెలలోనే 50 ఇండ్లు
- నిర్ధారించిన రెవెన్యూ అధికారులు
- కేవలం బోర్డులు మాత్రమే ఏర్పాటుచేసి చేతులు దులుపుకోవడంపై ప్రజల ఆగ్రహం

నమస్తే ఎఫెక్ట్

బడంగ్‌పేట, జనవరి 27 (నమస్తే తెలంగాణ): బాలాపూర్ మండల పరిధిలోని కుర్మల్‌గూడలో సర్వే నం.46లో కబ్జాలు నిజమేనని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ఈ స్థలంలో నెల వ్యవధిలోనే 50 ఇండ్లు నిర్మించినట్టు గుర్తించారు. శనివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'కబ్జా కాండ.. సామాన్యుడిపై బండ' అనే కథనంపై అధికారులు స్పందించారు. అక్రమ నిర్మాణాల వెనుక ఎవరు ఉన్నారన్న అంశంపై ఆరా తీశారు. కుర్మల్‌గూడలో ఎన్ని ఇండ్లకు ఇంటి నంబర్లు ఇచ్చారని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను అడిగారు. ఇంటి నంబర్ల వివరాలు సేకరించారు. ప్రస్తుతం 12 ఇండ్లుకు ఇంటి నంబర్లు జారీచేసినట్టు గుర్తించారు. కరెంటు మీటర్లు ఎలా ఇస్తున్నారన్న అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్టు తెలిసింది. నోటరీల మీద, ఇంటి పట్టాల విషయంలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన తర్వాతే మీటర్లు జారీచేయాలని సంబంధిత అధికారులను తాసీల్దార్ ఆదేశించినట్టు సమాచారం.

### అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

కుర్మల్‌గూడలో పరిశీలనకు వచ్చిన రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాల జోలికి పోకుండా కేవలం బోర్డులు ఏర్పాటు చేసి రావడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ముందే నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా కేవలం రెవెన్యూ అధికారులు మాత్రమే వచ్చి బోర్డులు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. అన్ని శాఖల అధికారులను తీసుకొనిపోతే ప్రజలు రెవెన్యూ అధికారులపై ఆరోపణలు చేస్తారన్న ఉద్దేశంతోనే ఇలా చేసి ఉంటారన్న ఆరోపణలు వస్తున్నాయి.

## భూకబ్జాతో మాకు సంబంధం లేదు

- అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ



ఘట్‌కేసర్, జనవరి 27: తమపై వస్తున్న భూకబ్జా ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ పేర్కొన్నారు. భూకబ్జా ఆరోపణలను ఆమె ఖండించారు. శనివారం యూనివర్సిటీలో జరిగిన అనురాగ్ సెట్ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం కూడా తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. ఎలాంటి విచారణ చేయకుండా పోలీసులు కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఒకరి ప్లాటు ఆక్రమించాల్సిన అవసరం తమకు లేదని స్పష్టంచేశారు. బాధితులు ఎవరో కూడా తమకు తెలియదని చెప్పారు. రాజకీయ కోణంలోనే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎమ్మెల్సీలుగా కోదండరాంరెడ్డి , అమీర్ అలీఖాన్

- ఉత్తర్వులు జారీచేసిన గవర్నర్

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ ఎం కోదండరాంరెడ్డి, అమీర్ అలీఖాన్‌ను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఎమ్మెల్సీలుగా ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఈ ఇద్దరిని ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనకు ఈ నెల 25న ఆమోదం తెలిపిన గవర్నర్.. తాజాగా అధికారికంగా ప్రకటించారు.


కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
Konala Bhagyalakshmi Reddy, M.A.
President: Telangana Marriage Links.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:28 Yrs, 5'9", B.Tech, M.S, SWE, USA, 120K P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★రెడ్డి:26 Yrs, 5'5", B.Tech, MS, SWE, USA, 150K P/A, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★రెడ్డి:27 Yrs, 5'10", B.Tech, (Bits Pilani), SWE, Bangalore, 22 Lackhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:25 Yrs, 5'2", MBBS MD, Doctor, Hyd, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★కాపు:28 Yrs, 5'8", B.Tech (IIT) MBA (IIM), SWE, Bangalore 43 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★కాపు:28 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 30 Lakhs P/A వధువుకి USA వరుడు కావలెను. 7207930999 |
| ★మున్నూరుకాపు:27 Yrs, 5'11" B.Tech, SWE, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★పద్మశాలి:24 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★పద్మశాలి:28 Yrs, 5'8", M.Tech., SWE, Hyd, 15 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★ముదిరాజ్:26 Yrs, MBA, HR, Hyd, 70,000 P/M వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★విశ్వబ్రాహ్మణ్:30 Yrs, 5'11", MBA, HR Manager, Hyd, 18L P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★గౌడ:26 Yrs, 5'5", MBA, SWE, Hyd, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★ముదిరాజ్:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★Caste No Bar: 25 Years, 5'6", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★Caste No Bar: 30 Yrs, 5'7", MSc, GBM, Own Business, Hyd, 60 Lakhs P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★హిందూ-మాల: 38 Yrs, 5'2" MBBS, MD, Gynocologist, Hyd, 2 Lakhs P/M, Well Settled వధువుకి వరుడు కావలెను. 9248064777 |
| ★HINDU-MALA: 28 Yrs, 5'9", B.Tech, (IIT), SWE, Bangalore 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★మాదిగ: 25 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 80,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★రెడ్డి-(రెండవపెళ్లి): 38 Yrs, 5'11", B.Tech, SWE, Hyd, 65 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★Caste No Bar (2nd Match): 33 Yrs, B.Tech, M.S. USA, SWE, 120K P/A, Well Settled వధువుకి India/Abroad వరుడు కావలెను. 9030315599 |

కళ్యాణ వేదికలు

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

★మైత్రి రెడ్డి Matrimoney: Only for Reddy's. Local/Abroad/ Doctors/ Engineers/ Business Matches చూడబడును. Fast Settlement. Hyd. L.B.Nagar. 8897213126/8019468462

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/- 98480 77857




తెలంగాణభవన్‌లో శనివారం జరిగిన బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

# మైనార్టీలపై సీఎం రేవంత్ ప్రతీకారం

- అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చినందుకే మైనార్టీలపై పగ
- కాంగ్రెస్, బీజేపీలది తెరచాటు బంధం
- క్యాబినెట్‌లో మైనార్టీలకు స్థానం ఇవ్వలేదు
- కాంగ్రెస్- బీజేపీలది ఫెవికాల్ బంధం
- బీఆర్‌ఎస్ రాష్ట్ర మైనార్టీ సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): అర్ఎస్ఎస్ మూలాలున్న సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు బుల్డోజర్ పాలసీతో మైనార్టీల ఆస్తులను, హక్కులను హరిస్తుంటే, రేవంత్‌రెడ్డి తెలంగాణలో అదే పద్ధతిలో మైనార్టీలపై ప్రతీకారం తీర్చుకొంటున్నారని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మైనార్టీలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌కు మద్దతు పలికినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. శనివారం బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం సమావేశం తెలంగాణ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ 1953 తర్వాత తొలిసారి రాష్ట్ర క్యాబినెట్‌లో మైనార్టీలకు ప్రాతినిధ్యం దక్కలేదని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా మైనార్టీ నేతలెవరూ గెలవలేదన్న సాకుతో కాంగ్రెస్ తప్పించుకోజాలదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు రేవంత్ ప్రభుత్వం ఏమాత్రం తీసిపోలేదని ధ్వజమెత్తారు. మైనార్టీలను కాంగ్రెస్ ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తుందని విషయం మైనార్టీలు అర్థం చేసుకోవాలని సూచించారు. మైనార్టీలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుం డా చేయటంలో బీజేపీతో కాంగ్రెస్ పోటీ పడుతున్నదని ఆరోపించారు. ఎన్నికలముందు మైనార్టీ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు షబ్బీర్ అలీని వాడుకున్నదని, అధికారంలోకి వచ్చాక ఆయనకు సలహాదారు పదవి ఇచ్చి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. ఈ చర్య మైనార్టీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేనని అన్నారు.

### మైనార్టీ సంక్షేమంపై సమీక్ష ఏది?

రేవంత్‌రెడ్డి 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఒక్కరోజు కూడా మైనార్టీ సంక్షేమంపై సమీక్ష నిర్వహించలేదని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు ఇచ్చిన 12 ప్రధాన హామీలను వెంటనే అమలు చేయాలని, ముస్లిం కోటాను పెంచడం, మైనార్టీలకు రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడం వంటి అంశాలపై తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మతకల్లోలాలు చెలరేగుతాయని తాము హెచ్చరించామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి హయాంలో సంగారెడ్డి, నల్లగొండ తదితర ప్రాంతాల్లో జనవరి 22న మత ఘర్షణలు జరిగాయని తెలిపారు. ఘర్షణలను ఆపకుండా కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. హోంశాఖ నిర్వహిస్తున్న రేవంత్‌రెడ్డి మత ఘర్షణలకు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. మత ఘర్షణల అనంతరం కూడా సీఎం ఎలాంటి సమీక్ష నిర్వహించకపోవడం, జిల్లా పోలీసులతో కనీసం మాట్లాడకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలి: మహమూద్ అలీ

మైనార్టీలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చినంత ప్రాధాన్యం దేశంలో మరెవ్వరూ ఇవ్వలేదని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ అన్నారు. మైనార్టీలందరూ బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనార్టీలంతా ఐక్యంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహించి మైనార్టీల్లో చైతన్యం తీసుకొద్దామని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, అసెంబ్లీ మాజీ స్పీకర్‌లు ఎస్ .మధుసూదనాచారి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, మైనార్టీ నాయకులు అక్బర్ హుస్సేన్, బాబా ఫసియొద్దీన్, ముజీబ్, ఇబ్రహీం, జహంగీర్, బాక్రీ, అలీ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ

గత ప్రభుత్వం హయాంలో మైనార్టీల సంక్షేమం కోసం ఎంతగానో ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. విస్తృత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని గుర్తుచేశారు. విద్యారంగంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మైనార్టీలకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సెక్యులర్ విధానాల పట్ల నమ్మకం ఉంచి గత ఎన్నికల్లో మైనార్టీలు మద్దతు ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీకి లబ్ధి చేకూర్చేలా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. గత లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే పనిచేసిందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కూడా బీజేపీ, కాంగ్రెస్ కలిసి పనిచేయబోతున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఫెవికాల్ బంధాన్ని మైనార్టీలు గుర్తించాలని కోరారు.

# రాష్ట్ర రాజకీయాలకు పట్టిన శని రేవంత్

- ముఖ్యమంత్రి భాష మార్చుకోవాలి
- బిల్లా రంగాలకు ప్రతిరూపం రేవంతే
- కేసీఆర్‌పై మరోసారి అభ్యంతరకరంగా మాట్లాడితే ప్రజలే నాలుక చీరేస్తారు
- బీఆర్‌ఎస్ నేత దాసోజు ఆగ్రహం



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్, చిత్రంలో భిక్షమయ్యగౌడ్, ఎం శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాజకీయాలకు పట్టిన శని రేవంత్‌రెడ్డి అని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్ ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి తన భాష మార్చుకోవాలని, కేసీఆర్‌పై మరోసారి అభ్యంతరకరంగా మాట్లాడితే ప్రజలే నాలుక చీరేస్తారని హెచ్చరించారు. మోదీ, రేవంత్ బంధాన్ని కాంగ్రెస్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో బీఆర్‌ఎస్ నేతలు భిక్షమయ్యగౌడ్, ఎం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో శ్రవణ్ మాట్లాడారు. సీఎం రేవంత్‌కు అధికార అహంకారం నరనరాన ఎక్కిందని మండిపడ్డారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్‌ను పట్టుకొని ఎవడివిరా? అని రేవంత్ అంటున్నాడని అభ్యంతరం వ్యక్తంచేశారు. తెలంగాణ తెచ్చిన వ్యక్తి అని కూడా చూడకుండా.. ఆయన వయసుకు గౌరవం ఇవ్వకుండా రేవంత్‌రెడ్డి అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ తీరు గల్లీ లీడర్‌కన్నా అధ్వాన్నంగా, చిల్లరగా ఉన్నదని ధ్వజమెత్తారు. బిల్లా, రంగాలకు ప్రతిరూపం రేవంత్ అని అభివర్ణించారు. రాహుల్‌గాంధీ అయినా రేవంత్ తీరును మార్చాలని కోరారు. అద్దం ముందు కూర్చొని రేవంత్ ఓ సారి తన ముఖం తాను చూసుకోవాలని ఎద్దేవా చేశారు.

### తెలంగాణ తెచ్చినందుకు గోరీ కడతావా?

కాంగ్రెస్సోళ్లకు కోపం వస్తే ఐదేండ్లలోపే సీఎంగా రేవంత్ దిగిపోతాడని శ్రవణ్ అన్నారు. 'కేసీఆర్‌కు గోరీ కడతావా? ఎందుకు కడతావ్? తెలంగాణ తెచ్చినందుకా? తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి చేసినందుకా?' అని నిలదీశారు. కేసీఆర్ మీద భాష ఇలాగే కొనసాగితే రేవంత్ నాలుక చీరేదీ తెలంగాణ ప్రజలేనని హెచ్చరించారు. హామీల అమలును ప్రశ్నిస్తే రేవంత్‌కు అసహనం పొడుచుకొస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ కన్నా మంచి పాలన అందించడంలో రేవంత్ పోటీపడాలని శ్రవణ్ సూచించారు. కాంగ్రెస్ నేతలవి లఫంగి, బట్టేబాజ్ మాటలు కావా? అని ధ్వజమెత్తారు. హామీల అమలు చేత కాకపోతే కాంగ్రెస్ నేతలు చెంపలు వేసుకోవాలని, తిట్లతో ప్రజల దృష్టిని మళ్లించలేరని పేర్కొన్నారు. మోదీని రేవంత్ కలిశాక కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు వరసగా బయటపడుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నోటిఫికేషన్, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక, రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ శకటం, అదానీతో ఒప్పందం, తెలంగాణకు ఐపీఎస్‌ల కేటాయింపు ఇలా అన్ని అంశాలు రేవంత్, మోదీ బంధాన్ని రుజువు చేస్తున్నాయని, తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. రేవంత్‌కు చేతనైతే కృష్ణా రివర్ బోర్డు విషయంలో కేంద్రం మెడలు వంచేందుకు కృషి చేయాలని శ్రవణ్ సూచించారు.

# హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి
- దిశ కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చ

హైదరాబాద్, జనవరి27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డెవలప్‌మెంట్ కో-ఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. బేగంపేటలోని హరిత ప్లాజాలో శనివారం దిశ కమిటీ సమావేశం జరిగింది. కిషన్‌రెడ్డి నేతృత్వంలో సుదీర్ఘంగా 4 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల స్థితిగతులు, విద్యుత్తు సమస్యలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు తదితర పలు అంశాలపై చర్చించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నుంచి తెలంగాణకు 80% ఆదాయం వస్తున్నదని, నిత్యం దాదాపు 10 లక్షల మంది హైదరాబాద్‌కు రాకపోకలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయని, అంగన్‌వాడీలు, పాఠశాలలు, హాస్టళ్లు కిరాయి భవనాల్లో కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్లే అంబర్‌పేట, ఉప్పల్ ఫ్లైఓవర్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధితోపాటు కొమురవెల్లి రైల్వేస్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో హెచ్ఎండీఏ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్వేతోనే భూ సమస్యలు పరిష్కారం

- గిరిజన, వ్యవసాయ శాఖలతో 'ధరణి' సభ్యుల చర్చ

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): కౌలుదారులకు పెట్టుబడి సాయం అందించడం ప్రస్తుతానికి కష్టమేనని ధరణి కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. వివిధ శాఖలకు చెందిన భూముల నమోదు, సమాచారం, రైతుల ఇబ్బందులపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర సచివాలయంలో అటవీ, గిరిజన సంక్షేమం, వ్యవసాయశాఖలతో ధరణి కమిటీ సభ్యులు శనివారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో 6.68 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందించినప్పటికీ పలు లోపాలతో ధరణిలో నమోదు కాకపోవడంతో, గిరిజన సంక్షేమశాఖ ఇచ్చే సమాచారం మేరకే వ్యవసాయశాఖ రైతుబంధు ఇస్తున్నదని పేర్కొన్నారు. గిరిజనులు భూములకు పట్టాలు పొందలేకపోతున్నారని, వారసత్వంగా బదిలీ కావాల్సిన భూములు కూడా వారికి రావడం లేదని అధికారులు తెలిపారు. గిరిజనుల భూముల్లో సర్వే చేపడితేనే హక్కులపై స్పష్టత వస్తుందని అన్నారు. అటవీశాఖ పరిధిలోని భూములకు రెవెన్యూ రికార్డుల్లో ఉన్న విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయని తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు విధానం లేదని పేర్కొంది. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు అరుణకుమారి రాజీనామా

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): టీఎస్‌పీఎస్సీ సభ్యురాలు కోట్ల అరుణకుమారి శనివారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపారు. ఈ సందర్భంగా ఆమె తన కెరీర్‌లో సాధించిన విజయాలు, సభ్యురాలిగా తీసుకున్న నిర్ణయాలు, రాజీనామాకు గల కారణాలను వివరిస్తూ ఓ లేఖను జత చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సభ్యులెవరికీ ప్రమేయం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. తోటి సభ్యులందరూ రాజీనామాలు చేస్తున్నా తాను చేయలేదని, తనకు నేటికీ రాజకీయ పార్టీలతో ఎలాంటి అనుబంధం లేదని తెలిపారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా, భూభారతి సర్వే డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ, స్వచ్ఛందంగా రాజీనామా చేసి వచ్చానని, ఏ తప్పు చేయనప్పుడు తాను టీఎస్‌పీఎస్సీ సభ్యురాలి పదవికి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని భావించినట్టు తెలిపారు. తన ఒక్కరి వల్ల ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాల ప్రకటనపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నట్టు భావించి, తన వల్ల ఎవరికీ అన్యాయం జరగొద్దనే తానిప్పుడు రాజీనామా చేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.

## టీఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్ల నియామకం

హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ విద్యుత్తుశాఖలో ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలకు నూతన డైరెక్టర్లను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రాన్స్‌కోకు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సీ శ్రీనివాసరావును, డైరెక్టర్లుగా జీ నర్సింగ్ రావు (ప్రాజెక్ట్స్), టీ జగత్‌రెడ్డి (ట్రాన్స్‌మిషన్), జే సూర్యప్రకాశ్ (లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్), బీ నర్సింగారావు (గ్రిడ్ ఆపరేషన్స్)ను నియమించారు. జెన్‌కో డైరెక్టర్లుగా సీహెచ్ వెంకట్‌రాజం ( హైడల్), ఎం సచిదానందం (ప్రాజెక్ట్స్), ఎస్ అశోక్‌కుమార్ (హెచ్ఆర్), బీ లక్ష్మయ్య (థర్మల్), ఏ అజయ్ (సివిల్), డాక్టర్ టీఆర్కే రావు (కమర్షియల్ ప్యూయల్)ను నియమించారు. వీరు రెండేండ్లపాటు పదవుల్లో కొనసాగనున్నారు.

ప్రభుత్వ అవసరాల రీత్యా మరో ఏడాది నుంచి రెండేండ్లపాటు వారి పదవీ కాలన్ని పొడించే అవకాశం ఉన్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


WANTED

Army College of Dental Sciences requires the following non teaching staff :- (a) Estate Supervisor (b) UDC (c) Dental Technician (d) Lab Technician
Preferably Ex-Servicemen.
Only short listed candidates will be called for interviews.
Application to reach by 10 Feb 2024 at ACDS, Chennapur-CRPF Road, Jai Jawahar Nagar, Secunderabad – 87. Email : acds.careers@gmail.com
For any queries contact Mobile No 8978575429.







